ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.06.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ పై దృష్టి పెట్టిన ఎన్డీఏ కూటమి, ప్రతిపక్ష ఇండి కూటమి నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటోంది. ఇంత వరకు అందిన సమాచారాన్ని బట్టి ఎన్డీఏ 289, ఇండి కూటమి 233 స్థానాల్లో, ఆధీక్యంలో ఉన్నాయి.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారణాశిలో, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధి వయనాడ్ లో ఆధిక్యంలో ఉన్నారు.
3. తమిళనాడు లో డిఎంకె, పశ్చిమ బెంగాల్ లో తృణముల్ కాంగ్రెస్ పార్టీలు ముందంజలో ఉన్నాయి.
4. తెలంగాణలో 17 స్థానాలకు గాను కాంగ్రెస్, బిజెపి చెరి 8 స్థానాల్లో, ఆధీక్యంలో ఉండగా, హైదరాబాద్ లో ఎంఐఎం ఆధిక్యత ప్రదర్శిస్తోంది.
5. ఆంధ్రప్రదేశ్ లో 25 లోక్ సభ స్థానాలకు గాను 21 స్థానాల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఆదిక్యంలో ఉంది.కాగా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతోంది.

**COUNTING:**

లోక్‌సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ పై దృష్టి పెట్టిన  NDA మెజారిటి స్థానాల్లో ఆధిక్యతలో ఉన్నప్పటికి, ప్రతిపక్ష ఇండి కూటమి నుంచి గట్టి పోటీ ఎదుర్కోంటోంది. 350 నుంచి 400 స్థానాలను ఆశించిన  NDA ఇంత వరకు 289 స్థానాల్లో ఆధీక్యతలో ఉంది. అటు ఇండి కూటమి అంచనాలను మించి 233 స్థానాల్లో ఆధిక్యత ప్రదర్శిస్తోంది. 28 రాష్ట్రాల్లో ఇండి కూటమి ఆధిక్యంలో ఉన్నట్లు వార్తలందుతున్నాయి.

వారణాసి నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోది, గాంధీనగర్ నుంచి అమిత్ షా , గుణ నుండి జ్యోతిరాదిత్య సింధియా, ముంబై నార్త్ నుండి పియూష్ గోయల్, విదిషాలో బిజెపి నాయకులు శివరాజ్ సింగ్ చౌహాన్ ముందంజలో ఉన్నారు. రాయ్ బరేలీ నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, కన్నౌజ్ నుంచి సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ముందంజలో ఉన్నారు.

అమేథీ నుంచి బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ , నీలగిరిలో కేంద్ర మంత్రి ఎల్. మురుగన్, అట్టింగల్ స్థానంలో వి. మురళీధరన్, చెన్నై సౌత్ స్థానం నుండి బిజెపి నాయకురాలు డా. తమిళిసై సౌందరరాజన్ , బారాముల్లా నుండి నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి ఒమర్ అబ్దుల్లా, అసన్సోల్ నుండి టిఎంసికి చెందిన శత్రుఘ్న సిన్హా వెనుకంజలో ఉన్నారు.

తెలంగాణలో 17 స్థానాలకు గాను కాంగ్రెస్, బిజెపి చెరి 8 స్థానాల్లో ఆధిక్యతలో ఉన్నాయి. హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకునే దిశగా మజ్లిస్ పార్టీ ఆధిక్యత కనబరుస్తుంది. సికింద్రాబాద్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధిక్యతలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 25 లోక్ సభ స్థానాలకు టిడిపి, జనసేన, బిజెపి కూటమి 21 స్థానాల్లో ఉండగా, మిగిలిన నాలుగు చోట్ల వైసిపి ఆధిక్యంలో ఉంది. కాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, ఒడిస్సా అసెంబ్లీ లెక్కింపు కూడా ఈరోజు జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార వైసిపి అధికార పార్టీ ఘోర ఓటమి దిశలో పయనిస్తోంది. 175 స్థానాలకు గాను 157 స్థానాల్లో కూటమి దూసుకుపోతోంది. వైసిపి ఆధిక్యత 18 స్థానాలకే పరిమితమైంది. కాగా, ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఆధిక్యత సాధించింది. 147 స్థానాలకు గాను 76 చోట్ల బిజెపి, 53 చోట్ల బిజు జనతా దళ్ ఆధిక్యతలో ఉన్నాయి. కాంగ్రెస్ 12 స్థానాల్లో మాత్రం ఆధీక్యత ప్రదర్శిస్తోంది.

**NSD**

**ODISHA ASSEMBLY:**

ఒడిశాలో మొత్తం 147 సీట్లలో 144 స్థానాలకు ట్రెండ్స్ అందుబాటులో ఉన్నాయి. బీజేపీ 76 స్థానాల్లో, అధికార బిజు జనతాదళ్ 53, కాంగ్రెస్ 12, స్వతంత్రులు 2, సీపీఎం 1 స్థానం లో

ఆధిక్యంలో ఉన్నా యి. హింజిలి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేడీ అధ్యక్షుడు , ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ముందంజలో ఉన్నారు.

NSD

**కడపటి వార్తలు అందేసరికి....**

జాతీయస్థాయిలో పార్టీలు ఆధిక్యత వివరాలు బీజేపీ 235 స్థానాల్లో తన ఆధిక్యాన్ని కొనసాగిస్తుండగా, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ – 95,

సమాజ్ వాదీ పార్టీ – 36

ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ - 32

డీఎంకే – 21

తెలుగుదేశం పార్టీ – 16

జేడీయూ – 14

శివసేన (ఎస్.హెచ్.ఎయూ.బీ.టి)– 11

ఎన్.సీ.పీ – 8

ఆర్.జేడీ – 5

ఎల్జేపీ – రాంవిలాస్ – 5

శివసేన (ఎస్.హెచ్.ఎస్) – 5

వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ – 4

ఆమ్ ఆద్మీ పార్టీ – 4

సీపీఐ – 3

ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ – 3

జనసేన – 2

సీపీఐ ఎం.ఎల్ – 2

జేడీఎస్ – 2

బీజేడీ – 2

వీసీకే – 2

ఎల్.ఆర్.డి – 2

జే.ఎం.ఎం – 2

జే.కే.ఎన్ – 2

యూపీపీఎల్ – 1

ఏజీపీ – 1

హెచ్ ఏ ఎం.ఎస్ – 1

కేరళ కాంగ్రెస్ – 1

ఆర్.ఎస్.పీ – 1

ఎన్.సీ.పీ – 1

వీ.ఓ.టీ.పీ.పీ – 1

జెడ్.పీ.ఎం – 1

సిరోమణీ అకాలీదళ్ – 1

ఆర్.ఎల్.టీ.పీ – 1

భారత్ ఆదివాసీ పార్టీ – 1

ఎస్.కె.ఎం – 1

పీ.ఎం.కే – 1

డీ.ఎం.డీ.కె – 1

ఆజాద్ సమాజ్ పార్టీ – 1

ఏ.జే.ఎస్.యూ పార్టీ – 1

ఇండిపెండెంట్లు – 6    స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు.

**UTTAR PRADESH**

ఇక రాష్ట్రాల విషయానికి వస్తే....        ఉత్తరప్రదేశ్‌లోని  మొత్తం  80 స్థానాల్లో బీజేపీ 36    , సమాజ్‌వాదీ పార్టీ 33 , కాంగ్రెస్ 8 , రాష్ట్రీయ లోక్‌దళ్ 02 , ఆజాద్ సమాజ్ పార్టీ కాన్షీరామ్ 1 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి.  వారణాసి స్థానం నుంచి ప్రధా నంత్రి నరేంద్ర మోదీ ఆధిక్యంలో ఉన్నారు. లక్నో నుంచి బీజేపీ నేతలు రాజ్‌నాథ్ సింగ్   , గౌతమ్ బుద్ నగర్ నుంచి డాక్టర్ మహేశ్ శర్మ , మధుర నుంచి హేమమాలిని , మీరట్ నుంచి అరుణ్ గోవిల్ , గోరఖ్‌పూర్ నుంచి రవికిషన్ ముందంజలో ఉన్నారు. రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ           , సహరాన్‌పూర్ నుంచి ఇమ్రాన్ మసూద్, నగీనా నుంచి ASPKR నేత చంద్రశేఖర్ ముందంజలో ఉన్నారు.

**NSD**

**STATES:**

పంజాబ్‌లో, మొత్తం 13 స్థానాలకు ట్రెండ్‌లు అందుబాటులో ఉన్నాయి. బీజేపీ   3 స్థానాల్లో, కాంగ్రెస్ 5, ఆమ్ ఆద్మీ పార్టీ 2, శిరోమణి అకాలీదళ్ 1, స్వతంత్రులు 2 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు.

హర్యానాలో మొత్తం 10 నియోజకవర్గాల్లో 8 స్థానాలకు ట్రెండ్‌లు అందుబాటులో ఉన్నాయి. బీజేపీ 4 స్థానాల్లో, కాంగ్రెస్ 3 స్థానాల్లో, ఆమ్ ఆద్మీ పార్టీ 1 స్థానంలో ఆధిక్యంలో ఉన్నాయి.

చండీగఢ్‌లోని ఒకే ఒక్క లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి సంజయ్ టాండన్‌పై కాంగ్రెస్ అభ్యర్థి మనీష్ తివారీ ఆధిక్యంలో ఉన్నారు.

ఢిల్లీలో మొత్తం 7 స్థానాల్లో బీజేపీ 5 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, ఆమ్ ఆద్మీ పార్టీ 2 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

లడఖ్‌లోని ఏకైక పార్లమెంట్ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి హాజీ హనీఫా ఆధిక్యంలో ఉన్నారు.

జమ్మూ కాశ్మీర్‌లోని మొత్తం ఆరు స్థానాల్లో బీజేపీ 2 స్థానాల్లో, నేషనల్ కాన్ఫరెన్స్ 2 స్థానాల్లో, స్వతంత్రులు 1 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లోని మొత్తం 4 నియోజకవర్గాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉంది. హమీర్‌పూర్ లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి, కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ముందంజలో ఉండగా , మండి స్థానంలో బీజేపీ అభ్యర్థి , నటి కంగనా రనౌత్ ఆధిక్యంలో ఉన్నారు.

అస్సాంలో మొత్తం 14 నియోజకవర్గాల్లో బీజేపీ 8 స్థానాల్లో, కాంగ్రెస్ 3, అసోం గణ పరిషత్ 1, ఇండిపెండెంట్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉన్నారు.

త్రిపురలో బీజేపీ రెండు స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

అరుణాచల్ ప్రదేశ్‌లో, రెండు స్థానాలకు ట్రెండ్‌లు అందుబాటులో ఉన్నాయి. బీజేపీ , కాంగ్రెస్‌లు ఒక్కో స్థానంలో ఆధిక్యంలో ఉన్నాయి. పశ్చిమ అరుణాచల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ముందంజలో ఉన్నారు.

మణిపూర్‌లో, రెండు స్థానాలకు ట్రెండ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇన్నర్ మణిపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి టి. బసంత కుమార్ సింగ్ ముందంజలో ఉండగా, ఔటర్ మణిపూర్ స్థానంలో నాగా పీపుల్స్ ఫ్రంట్ అభ్యర్థి ముందంజలో ఉన్నారు.

మిజోరంలోని ఏకైక సీటులో జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ ముందంజలో ఉంది.

నాగాలాండ్‌లో కాంగ్రెస్ ఒక్క పార్లమెంటు స్థానంలో ఆధిక్యంలో ఉంది.

మేఘాలయలో కాంగ్రెస్ , వాయిస్ ఆఫ్ పెపోల్ పార్టీ ( VOTPP) ఒక్కో స్థానంలో ఆధిక్యంలో ఉన్నాయి.

సిక్కిం క్రాంతికారి మోర్చా ( SKM) అభ్యర్థి ఇంద్ర హంగ్ సుబ్బా ఒక్క లోక్‌సభ స్థానంలో ముందంజలో ఉన్నారు.

అం డమాన్, నికోబార్ దీవులలో, బిజెపి అభ్యర్థి బిష్ణు పదరే ఒక్క పార్లమెంటు స్థానంలో ఆధిక్యంలో ఉన్నారు.

దాద్రా - నగర్ హవేలీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కాలాబెన్ డెల్కర్ ఆధిక్యంలో ఉండగా, డామన్ - డయ్యూ లోక్‌సభ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి ఉమేష్‌భాయ్ బాబుభాయ్ పటేల్ ఆధిక్యంలో ఉన్నారు.

**TAMILNADU/KERALA (STATES):**

తమిళనాడులోని 39 లోక్‌సభ నియోజకవర్గాల్లో కడపటి సమాచారం అందే సమయానికి - డీఎంకే 19 స్థానాల్లో , కాంగ్రెస్ 9 స్థానాల్లో , VCK 2 స్థానాల్లో, ఇతరులు 7 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. నీలగిరి నియోజకవర్గంలో కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ వెనుకంజలో ఉన్నారు. చెన్నై సౌత్ సీటులో బీజేపీ నేత డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ వెనుకంజలో ఉన్నారు. తూత్తుకుడి సీటులో డీఎంకే మహిళా విభాగం నాయకురాలు కనిమొళి ముందంజలో ఉన్నారు.

కేరళలోని 20 లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 13 స్థానాల్లో , సీపీఐ (ఎం) 1 స్థానం లో, IUML 2 స్థానాల్లో, బీజేపీ 2 స్థానాల్లో, ఇతరులు 2 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు.